# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 08 జనవరి , 2025 | పేజీలు :06


## యథేచ్ఛగా కల్తీకల్లు అక్రమ దందా

### తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వైనం..

### మామూలందుకుని మౌనం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు..





**ప్రజాపక్షం/ముధోల్(తానూర్):**తెలంగాణ రాష్ట్ర సరిహద్దు శివారు అయినా తానూర్ మండలంలోని వడొనా గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా కల్తీకల్లు అక్రమ దందా యదేచ్ఛగా సాగుతోంది.మహారాష్ట్ర సరిహద్దు దగ్గర ఉండడంతో అక్కడి గ్రామాల ప్రజలు రోజు కల్తీ కల్లు వందల పొట్లాలు తీసుకుని పోతున్నారు.కల్తీ కల్లుకు బానిసై ఎందరో ప్రజలు,యువకులు తమ బతుకున్న వ్యర్థం చేసుకుంటున్నారు.కల్తీ కల్లుకు బానిసైనా ఎందరో మూర్చ రోగంతో తల్లడిల్లుతున్నారు.ఇంత పెద్ద మొత్తంలో రోడ్డుకు పక్కనే వ్యాపారం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదు.రెండు దేశిందారు.బాటిల్లు దొరికిన అమాయక ప్రజలపై కేసులు పెట్టి పీడిస్తున్న ఎక్సైజ్ అధికారులు అక్రమ దందా నడుస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకుంటలేరని పలువురు.ఆరోపిస్తున్నారు.మామూళ్లు తీసుకోవడం వల్లే వారు మౌనంగా ఉంటున్నారనడానికి యదేచ్ఛగా చేస్తున్న దందాయే నిదర్శనం.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎవరి లబ్ధి కోసం ఉత్సవాలు...?




**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :**నిర్మల్ జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలు నేటితో ముగిశాయి.కాగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలు హిట్టా లేక పట్టా అని విషయాన్ని చర్చిస్తే అది అధికారుల నిర్ణయానికి వదిలేయాలి.రాష్ట్రంలోనే మొ ట్టమొదటి సారిగా నిర్మల్ చరిత్ర,సంస్కృ తి,సాంప్రదాయాలను భావితరాల ప్రజలకు తెలియజేసేందుకు ఏర్పాటు చే సిన ఈ నిర్మల్ ఉత్సవాలు పూర్తిగా విఫలం అయినట్లు ప్ర జలు,మేధావులు పెదవి విరుస్తున్నా రు.వాస్తవానికి నిర్మల్ చరిత్రను,సాంప్రదాయాలను ప్రజలకు తెలియజేసేందుకు ఏ ర్పాటుచేసిన ఈ ఉత్సవాలలో ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగపడే విషయాలు చెప్పలేదని,కేవలంప్రజాధనంవృధాచేసేందుకుఏర్పాటుచేసినట్లుగాపలువురుభావిస్తున్నారు

**ఎవరి అబ్ధి కోసం నిర్మల్ ఉత్సవాలు..?**

గత మూడు రోజులుగా నిర్వహించిన నిర్మల్ ఉత్సవాలు పరిశీలిస్తే ఎవరి లబ్ధి కోసం ఈ ఉత్సవాలను నిర్వహించారని ప్రజలు,మేధావులు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.నిర్మల్ ఉత్సవాలలో ఎక్కడ చరిత్ర,సంస్కృతి,సాంప్రదాయాలు కనిపించకపోవడంతో ఉత్సవాలను వీక్షించడానికి వచ్చిన ప్రజలు తీవ్ర నిరాశతో వెనుతిరిగారు.పట్టణంలో ఎప్పుడూ చూసే హోటల్లు,ప్రతినిత్యం మనుషులను విసిగించే ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు,జాతరలో ఏర్పాటు చేసే చిన్న పిల్లల ఆటలు ఇవి నిర్మల్ చరిత్రకు ప్రతి రూపాల అని అక్కడికి వచ్చిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కనుమరుగవుతున్న నిర్మల్ చరిత్ర,సంస్కృతి సాంప్రదాయాలు ప్రజలకు తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన ఉ త్సవాల ఉద్దేశం ఓ పక్క ఆలోచింపజేసే విషయం అయినప్పటికీ అక్కడ చేసిన ఏర్పాట్లు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉ న్నట్లు భావిస్తున్నారు.వాహనాలు పార్కు చేయడానికి డబ్బులు వసూలు చేయడం మొదలుపెడితే,స్టాల్స్ ఏర్పాటు చే యడానికి,స్టేజి ఏర్పాటు చేయడానికి ఇలా చెప్పుకుంటూ పోతే ప్రైవేట్,ప్రభుత్వ అన్ని రంగాల దగ్గర నుండి ఉత్సవా ల పేరిట డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు.బగ్గు మం టున్నాయి.ఈ ఆరోపణలపై నిజానిజాలు తెలియజేయాల్సిన ఆవశ్యకత జిల్లా అధికార యంత్రాంగంపై ఎంతైనా ఉందని పలువురు నాయకులు,మేధావులు ప్రశ్నిస్తున్నారు.

**నిరాశగా వెనుతిరిగిన వీక్షకులు...**

ఇక నిర్మల్ ఉత్సవాలను తిలకించేందుకు వస్తున్న వీక్షకులు నిరాశగా వెను తిరిగిన సందర్భాలు.మూడు రోజులపాటు ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని జిల్లా యంత్రాంగం ప్రచారం చేసినప్పటికీ మొదటి రోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉత్సవాలు ప్రారంభం కాలేదు.మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పినప్పటికీ కేవలం సా యంత్రం నుండి రాత్రి వరకు మాత్రమే కార్యక్రమాలను ని ర్వహించి జిల్లా అధికారులు చేతులు దులుపుకున్నా రు.జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి ప్రజలు పొద్దున మాత్రమే వచ్చి చూడడానికి అవకాశం ఉంటు ంది .కానీ ఆయా గ్రామాల నుండి కొంతమంది ఉత్సాహవంతులుఉత్సవాలను తిలకించడానికి వస్తే అక్కడ ఎటువంటి ఏ ర్పాట్లు లేకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు.రాత్రి సమయంలో కార్యక్రమాలు పెట్టినప్పటికీ చలి తీవ్రత దృష్ట్యా ప ట్టణవాసుల సైతం ఉత్సవాలను వీక్షించడానికి ఆసక్తిని చూ పలేదు.దీంతో అక్కడ స్టాల్స్ ఏర్పాటుచేసిన ప్రైవేటు వ్య క్తులు తీవ్రంగా నిరాశ చెందారు.ఎక్కువ జనాలు వచ్చి ఎ క్కువ లాభాలు వస్తాయి అని అనుకుంటే మొదటికే మోసం వచ్చిందని,ఊరికే స్టాల్స్ ఏర్పాటుకు డబ్బులు చెల్లించడం జరిగిందని కృంగిపోయారు.మొత్తానికి నిర్మల్ ఉత్సవాలు మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేసినప్పటికీ జిల్లా వ్యా ప్తంగాఉత్సవాలపైప్రతికూలతఏర్పడిందనిమేధావులు ,ప్రజ ల మనోగతం.

## సుందరీకరణలో జరిగిన అవినీతిపై

# విజిలెన్స్ విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ నగర శివారులోని తీగలవంతెన నిర్మాణంలో, రివర్ ఫ్రంట్ నగరంలోని కూడళ్ల సుందరీకరణ పనులలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి, పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కరీంనగర్‌ను పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పి అప్పటి మంత్రి ప్రస్తుత శాసన సభ్యులు గంగుల కమలాకర్ గుజరాత్ సబర్మతీ నది ఒడ్డున ఉన్న తరహాలో కరీంనగర్‌లో కూడా రివర్ ఫ్రంట్ ను ఏర్పాటు చేస్తున్నామని, 410 కోట్లతో రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ప్రారంభించి మళ్లీ దానిని డబ్బులు చాలవని 480 కోట్లకు పెంచుకుని రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని ప్రారంభించారని కానీ ఇది నత్త నడకన మధ్యలోనే పనులను నిలిపివేయడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు.జరిగినపనిలో పూర్తిగా బండ ఇసుక మొరం పూర్తిగా మానేరు డ్యాంకు చెందినదేనని ఇందులో కూడా పూర్తిగా కుంభకోణం జరిగిందని, దీనిపై సమగ్రమైన విచారణ జరిపితే అధికారులు రాజకీయ నేతల ప్రమేయం బయటకు వస్తుందని అన్నారు. రివర్ ఫ్రంట్ పనుల్లో పూర్తిగా నాసిరకం పనులు చేశారని నాణ్యత పనులు చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేశారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయలు నీటిలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రేస్, కాళేశ్వరం తదితర అవినీతి పనులపై విచారణ జరుగుతున్నాయని, కరీంనగర్ నగరపాలక సంస్థలలో జరిగిన దానిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆందోళన చేస్తుందని సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# పకడ్బందీగా చర్యలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌తో కలిసి కలెక్టర్ మిని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్‌మాట్లాడుతూ జిల్లాలో ఆర్అండ్ బి రోడ్డు పంచాయతీ రోడ్ల వద్ద ఉన్న మున్సిపాలిటి పరిధిలో గల ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని రోడ్లమీద వాహనాలుపార్కింగ్ చేయకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్‌బ్రేకర్లు లేనందున అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు పార్కింగ్ స్థలాలు, ఫూట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని, పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రమాదాలు అధికంగాజరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, ఆర్ అండ్‌బి ఈఈ వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మ ణ్, మున్సిపల్ కమిషనర్లు, లావణ్య, అన్వేష్, పిఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పంచాక్షరి, ఆర్‌టిసి డిఎంలు నేషనల్ హైవేస్ అధికారులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామునిపల్లి, కనుకులలో రూర్బన్ పథకం కింద నిర్మించిన గోదాములను, సొసైటీ కార్యాలయం విస్తరణ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం నుండి తొగర్రాయి గ్రామం వరకు ఉన్న రోడ్డును త్వరలోనే డబుల్ రోడ్డుగా విస్తరించినట్టు చెప్పారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం నుండి కనుకుల, ఓదెల మండలం ఉప్పరపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు ఉన్న అనేక గ్రామాలను కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించి ఆయా సంఘాలను ఆర్థికంగా బోలోపేతానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగారూ.2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, కటింగులు లేకుండాధాన్యంకొనుగోలు చేపట్టామని,త్వరలోనే రైతు కూలీలకు సంవత్సరాని కి రూ.12 వేల పథకానికి శ్రీకారం చుట్టనున్నట్టు చెప్పా రు.ఈ కార్యక్రమంలో కనుకుల ప్రాథమిక సహకార సంఘ ం అధ్యక్షురాలు కోట వీణ రాజ మల్లారెడ్డి , ఎఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సిఇఒ బొంగోని శంకర్, డిసిఒ, సహకార సంఘం పాలకవర్గం, కెడిసిసిబిడైరెక్టర్, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సుద్దాల సిం గిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి, చిలుక సతీష్ , సాయి, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.



## అంతర్గాంలో 'సంజీవని'కి చెట్ల నీడే దిక్కు!

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ 108 వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నో ఏళ్లుగా మండల ప్రజలు ఎదురుచూస్తున్న వాహనం అందుబాటులోకి రావడంతో సకాలంలో వైద్య సేవలు తమకు అందుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే 108 వాహనాన్ని నిలిపేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఏలాంటి షెడ్డు కానీ, చెట్ల నీడ కానీ సౌకర్యం లేదు. దీంతో 108 సిబ్బంది పగటిపూట వాహనాన్ని సమీప తహసీల్ కార్యాలయం ఎదుట చెట్ల కింద నీడలో నిలిపి ఉంచుతున్నారు. ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో రాత్రిపూట మాత్రం తిరిగి ఆరోగ్య కేంద్రం ఎదుట వాహనాన్ని నిలుపుతున్నారు. షెడ్ లేకపోవడంతో దుమ్ము పడి వాహనం పాడవుతుందోని, విధులు నిర్వహించేందుకు తమకు ఇబ్బంది అవుతోందని, స్థానికంగా 108 వాహనం అందుబాటులో ఉందనే విషయం కూడ ప్రజలకు తెలియడంలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం అవరణలోఖాళీస్థలంఎక్కువగాఉండటంతో తమకు అక్కడ వాహనాన్ని నిలిపేందుకు షెడ్డు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యేను వారు కోరుతున్నారు.

## లెదర్ పార్కు స్థలాన్ని పరిరక్షించాలని వినతి



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ శివారులోని లెదర్ పార్క్ స్థలాన్ని పరిరక్షించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్గాం మండల తహసీల్ అధికారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. సర్వే నం.132లో లెదర్ పార్కు కోసం గతంలో 25ఎకరాలభూమి కేటాయించారన్నారు. ఇందులో కొంతమేర అక్రమణకు గురైందని తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడంతో సంబంధిత ఉన్నతధికారులు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు.హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని, కబ్జాకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని, నివేదికను కలెక్టర్‌కు అందజేయాలని తహసీల్దారును కోరినట్లు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయకార్యదర్శి కొంకటి లక్ష్మ ణ్, రామగుండం నగర కన్వీనర్ బూడిద మహేందర్, అంతర్గాం మండల కార్యదర్శి జి.లింగస్వామి తెలిపారు.

## దుర్గామాతకు పూజలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని దుర్గామాత దేవాలయంలో ఆర్జీ1 లేడిస్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీఅనఘాష్టమి వ్రతం, ప్రత్యేక పూజలను పూజారి వేణుగోపాలశర్మ మంగళవారంనిర్వహించారు. సింగరేణి అధికారులు, ఉద్యోగ కుటుంబసభ్యులు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు క్లబ్ అధ్యక్షురాలుఅనితలలిత్‌కుమార్‌తెలిపారు. జీఎం /భద్రత కెహెచ్‌ఎన్.గుప్తా, అధికారులు కిరణ్‌రాజ్ కుమార్,చిలుక శ్రీనివాస్, నాగేశ్వర్‌రావుఉన్నారు.

## బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం తప్పనిసరి

### కలెక్టర్ పమేల సత్పతి



**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలని, పని నుండి విముక్తి కల్పించి బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా అన్ని ప్రదేశాలలో బాల బాలికలను గుర్తించాలని, వారిని పని నుండి విముక్తి కల్పించాలని అన్నారు. జిల్లాలోని చిన్న పరిశ్రమలు, హోటళ్లు, ఇటుక బట్టీలు, క్వారీలు తదితర ప్రదేశాల్లో శిశు సంక్షేమ, కార్మిక శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని అన్నారు. గృహ కార్మికులుగా పిల్లలను నియమించుకుంటున్నారని,నివాస ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్‌లోనూ తనిఖీలు చేపట్టాలన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీస్, కార్మిక శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. గతంలో పని నుండి విముక్తి కల్పించిన పిల్లలు, ప్రస్తుతం ఎటువంటి స్థితిలో ఉన్నారో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అపరేషన్ స్మైల్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అడిషనల్ కలెక్టర్‌ప్రపుల్‌దేశాయ్,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్‌వో పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి , తదితరులున్నారు.

## సెయింట్‌పాల్స్ ఉన్నత పాఠశాల వార్షిక స్పోర్ట్స్ మీట్



**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల వార్షిక స్పోర్ట్స్ మీట్ 2025ను నిర్వహించింది. చైర్మన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం క్రీడాస్ఫూర్తి జట్టుకృషి, అథ్లెటిక్స్ నైపుణ్యాలకు గొప్ప వేదిక అని తెలిపారు. ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని మాట్లాడుతూ క్రమశిక్షణ ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేడుకలో జట్లచే మార్చ్ పాస్ట్, జ్యోతి వెలిగించడం, అథ్లెట్లు క్లాసికల్ డ్యాన్స్, హోప్స్ డ్రిల్, టాస్ట్ డ్యాన్స్ కరాటే ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాల గురించే కాంగ్రెస్ యోచన



**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేది నుండి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జీ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లాకు చెందిన ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు టపాసులు కాల్చి, పార్టీ కార్యకర్తలకు, పాదాచారులు మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మొన్న సియం రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినేట్ మీటింగ్‌లో తీర్మాణం చేసి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలి గత ప్రభుత్వం రైతు బంధు పేరిట గుట్టలకు, కొండలకు, బీడు బడ్డ భూములకు రైతు బంధు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. ఇప్పుడు ఆ విధంగా జరగకూడదనే ఉద్దేశ్యంతో ఎవరైతే ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తారో ఆ రైతన్నకు రైతు భరోసా అందించాలని ఇటీవల 500 రూ.లు బోనస్ పొంది లాభపడిన నిజమైన రైతులను గుర్తించిన విధంగానే జనవరి 26 నుండి 12వేల రూ.ల రైతు భరోసాను పంట వేసే భూములకు అందించాలని, భూమిలేని రైతు కూలీలకు కూడా 12వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్యప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, మడుపు మోహన్, గడ్డం విలాస్ రెడ్డి, గుండాట శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అజీం, అహ్మద్ అలీ, అబ్దుల్ రెహమన్, కుర్ర పోచయ్య, సిరిపురం లావణ్య నాగ ప్రసాద్, వెన్న రాజమల్లయ్య, బొబ్బిలి విక్టర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, హర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య, పర్వత మల్లేశం, కామిరెడ్డి రామిరెడ్డి, మొరంపల్లి రమణారెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, ఎస్ఏ మోసిన్, దన్న సింగ్, నాగుల సతీష్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మేడ్చల్‌మల్కాజిగిరి పోచారం మున్సిపల్ కార్యాలయంల్లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌వారి నూతన సంవత్సర క్యాలండర్లను మున్సిపల్ చైర్మన్ శ్రీ బి.కొండల రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించబడింది. అలాగే తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సభ్యుల గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,తెలంగాణా ఆల్ స్టేట్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెముల యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య, మాజీ వార్డ్ సభ్యులు మన్యం, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కంచె బీరయ్య, చుక్కల నర్సయ్య,రాజ నర్సు, సత్యనారాయణ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ చైర్మన్ నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ వయోధికులు,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పట్ల తనకు ఎనలేని గౌరవం ఉందని, త్వరలో వయోధికులకు సుప్రభాత్ టౌన్ షిప్ కొర్రెములలో గ్రంథాలయం కొరకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగర పరిధిలోని 43వ డివిజన్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.80 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మంగళవారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు కాల్వలింగస్వామి, పాతిపల్లి ఎల్లయ్య, ముస్తాఫా, ఎస్.రామస్వామి,రామకృష్ణ,స్వరాజ్,ఎ.కృష్ణ,మంతెన శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దాడులు చేస్తే సహించం

**ప్రజాపక్షం/ముత్తారం :** నిరసన పేరుతో నాంపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి హరీశ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గూండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమేస్తామని హెచ్చరించారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయంపై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లాలపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రాజేశం కూతురు సంధ్య ఇటీవలే మరణించగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంగ్లవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమార్ స్వామి,మాజీ ఉపసర్పంచ్ జన్నె శ్రీకాంత్,చొప్పరి శ్రీకాంత్, గడ్డం శంకర్, గడ్డం గట్టయ్య, జన్నె రాంచందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మోడల్'లో ప్రవేశాలకు దరఖాస్తు

**ప్రజాపక్షం/ముత్తారం :** 2025–26 విద్యా సంవత్సరానికి గాను ముత్తారంమండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో 6,ఏడవ తరగతి నుండి పదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ఈనెల ఆరు నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

## బాధితులకు పరామర్శ

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రవణ్ కుమార్ ఇటీవల మృతి చెందగా సదరు బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతకుముందు మృతుడు శ్రవణ్‌కుమార్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. కమాన్‌పూర్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బీ. ఆర్. ఎస్ నాయకులు తోడేటి రాజీర్, ఆకుల కుమార్, తోడేటి రవి, జంజర్ల అనిల్, బోగే తిరుపతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రథయాత్రకు సంఘీభావం

**ప్రజాపక్షం/రామగుండం :** ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఊపిరి పోసేందుకు లక్ష డప్పులు, వెయ్యి గొంతులతో ఫిబ్రవరి 7న మంద కృష్ణమాదిగ చేపట్టనున్న రథయాత్ర కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ మాదిగ ఐక్యవేదిక నాయకులు రామగుండం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి డప్పుచప్పుళ్లు, ఆటపాటలతో మంగళవారం సంఘీభావం తెలిపారు. జనాభా ప్రాతిపాదికన ఎస్సీలలోని అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందించాలని నినాదాలు చేశారు. కళాకారుల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున చేపట్టనున్న ఈ రథయాత్రకు ప్రతి ఒక్కరూ ఒక డప్పు తీసుకొని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వడ్డెపల్లి సురేష్,మానుమండ్ల రమేష్, బుషిపాక సంతోష్, కుక్క గంగప్రసాద్, కొండల రాజేందర్, ఆరుముల్ల సదానందం, కల్వల శ్రీనివాస్, ఇరికిల్ల శంకర్, ఆరెపల్లి క్రాంతికిరణ్, సుందిళ్ల సదానందం, లంకదాసరి సదానందం, వడ్డేపల్లి రమేష్, ఈదునూరి సదానందం పాల్గొన్నారు.

## సేవా పురస్కారం ప్రదానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ పెద్దపెల్లి జిల్లా వైస్ చైర్మన్, సింగరేణి కార్మికుడు, ఐఎన్టీయూసీ నాయకుడు ఆది కోటేశ్వరరావుకు ప్రజా వీరుడు పండుగ సాయన్న సేవ పురస్కారం లభించింది. ఆది కోటేశ్వరరావు వివిధ రంగాల్లో చేసిన సేవలకుగాను పండుగ సాయన్న సేవా పురస్కారం అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమాజ సేవకులకు కవులకు కళాకారులకు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి ప్రతి సంవత్సరం ఈ సేవా పురస్కారాన్ని అందిస్తారు. హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ లు ముఖ్య అతిథిగా హాజరై ఆది కోటేశ్వరరావును సత్కరించారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

**ప్రజాపక్షం/మంథని:**విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తేనే లక్ష్యాసాధన సులభతరమవుతుందని టెలీ మానస్ కౌన్సిలర్‌లు డా.ఓర్సు రాయలింగు, ఇనుములపల్లి జ్యోతి అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు టెలి మానస్ ఆధ్వర్యంలో పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రానున్న పరీక్షల సమయంలో విద్యార్థులు ముందుగా తమ భయాన్ని దూరం చేసుకోవాలని, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పాఠశాల ప్రధానాచార్యులు కోట ఉష మాట్లాడారు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నానాటికీ పత్రికా స్వేచ్ఛ దిగజారుతోంది

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని, జర్నలిస్టు చంద్రకర్ హత్య అమానుషమని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కన్వీనర్ గుమ్మడి కొమురయ్య ,గాండ్ల మల్లేష్ ఖండించారు. చత్తీస్గడ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడనీ, ఆదివాసుల పైన దళితుల పైన, మైనార్టీల పైన మిషనరీలపైన జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని, 120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసినందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని, ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఏమి లేదని,సదరు కాంట్రాక్టర్ అక్కడి బిజెపి ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ది హిందూ ఎడిటర్ రామ్, హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని మరవరాదని అన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బురి, గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అశువులు బాసారన్నారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షాలు విధించారని అన్నారు.ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి 10 కోట్ల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకమీదట ఇలాంటివి జరక్కుండా చూడాలని కోరారు.

## ఆర్థికంగా బలోపేతం కావాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం స్త్రీ నిధి సంస్థ ఏర్పాటు చేసిందని, మహిళలు స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని, మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఇచ్చే అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండాలని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు స్త్రీ నిధి సంస్థ ద్వారా రుణాలను అందించే విధంగా స్త్రీ నిధి సిబ్బంది, మెప్మా సిబ్బంది చూడాలని, ప్రతి సంఘ సభ్యురాలు జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని, సమాఖ్య సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పొదుపు రుణాల రికవరీ 100 శాతం జరిగేలా చూడాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలను అందించే సంఘ సభ్యులు ఆర్థిక సస్థిర జీవనోపాదులు పెంపొందించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి సుల్తానాబాద్, మంథని పట్టణ ప్రాంతాలలో మొత్తం 213 మహిళ సమాఖ్యుల కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 6 కోట్ల 11 లక్షల రుణాలను స్త్రీ నిధి ద్వారా అందించడం జరిగిందని అన్నారు.రామగుండం పట్టణ సమాఖ్యలో 13 సంవత్సరాల తర్వాత స్త్రీ నిధి రుణాలు అందుబాటులోకి తెచ్చామని, రామగుండం సమాఖ్య సభ్యులందరూ రుణాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## దాడికి నిరసనగా రాస్తారోకో

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి నిరసనగా మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ అధికార మదంతో వీధి రౌడీల్లా రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదనీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి కొడతామని, సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవనీ ,పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందనీ హెచ్చరించారు.బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, ఒల్లె తిరుపతి,వేల్పుల రమేష్, పేజర్ల రాకేష్, ముంజ రాజేంద్రప్రసాద్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, కుమార్, మామిడి ఉమేష్, ఆడేపు రమేష్, గాదాసి సతీష్, బొడ్డుపల్లి సంపత్, అంజి మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పెద్దపెల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాయత్రి స్కూల్ పెద్దపల్లి లో రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దనీ తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని సిఐ విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్ సిబ్బంది , గాయత్రి సంస్థల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 3 రోజులు తాగునీటి సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలోని పెద్దపరూరల్ పట్టణం, పెద్దపల్లి మండలం, శ్రీరాంపూర్ మండలం, ఓదెల మండలంలోని కొన్ని గ్రామాలలో మూడు రోజులపాటు త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లిలోని శాంతి నగర్ వద్ద వేసిన పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు చేసేందుకు జనవరి 7 నుంచి జనవరి 9 వరకు త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బిసిలకు 42శాతం అమలు చేయాల్సిందే



**ప్రజాపక్షం / ఇల్లందకుంట :** కామారెడ్డి డిక్లరేషన్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహశీల్దార్ కు వినతిపత్రం ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలని బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుందని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బిసిలకు కేటాయిస్తామన్నా హామీ సైతం అమలు కాలేదు. గత సంవత్సరం 20వేల కోట్లు ఈ సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు మొత్తం 40వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్, బిజెపి మండల ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాస్, బిజెపి మండల ఓబిసి అధ్యక్షులు మురహరి శంకర్, కమ్మగోని అజయ్, తిప్పరబోయిన సమ్మయ్య, చిలుక వీరస్వామి, సురేందర్, మురళి, దుర్గయ్య, రాజేష్, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** రోడ్డు భద్రత నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జి డిటిఓ ఎస్ కె మసూద్ అలీ, ఎంవీఐ స్వప్న, ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో విధ్యార్థులకు, సుల్తానాబాద్ లో లారీ ఓనర్లు, డ్రైవర్లకు మంగళవారం రోడ్డు భద్రత నిబంధనలపై వేర్వేరుగా అవగాహణ కల్పించారు. వాహనాలకు అన్ని దృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. విధ్యార్థులు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లారు యూనియన్ నాయకులు, సభ్యులు, విధ్యార్థులు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేకొండలో ట్రాక్టర్ బోల్తా పడి.. రైతు మృతి

ప్రజాపక్షం / చిగురుమామిడి : ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందిన విషాధ సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రేకొండ గ్రామానికి చెందిన గుంద్రత్ భీమయ్య(55) అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకువచ్చిన ట్రాక్టర్ డబ్బాను రేకొండ పరిధిలోని బండారి పల్లెకు చెందిన వెంకటయ్య అనే రైతుకు అప్పగించి తిరిగి ట్రాక్టర్ ఇంజన్‌తో వస్తుండగా శివారులోని రాయిని చెరువు మత్తడి వద్ద ప్రమాద వశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటన



భీమయ్య అక్కడికక్కడే తీవ్రగాయాలతో మృతి చెందాడు. ట్రాక్టర్‌పై ఉన్న పక్క రాష్ట్రానికి ఎందిన వలస వచ్చిన మరో పిల్లాడికి తృటిలో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ట్రాక్టర్ బోల్తా పడుతుండగా ట్రాక్టర్ పై నుండి దూకడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటినా అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహం పోస్టుమార్టం కు తరలించారు. మృతునికి భార్య, వివాహం అయిన ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## క్రీడాకారులకు స్ఫూర్తి

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తితో, బాక్సింగ్ రంగంలో పట్టు సాధించి స్పోర్ట్స్ కోటాలో ఆదర్ష్ సాధించిన ఉద్యోగం మిగతా క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బోయిని రాజకుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం శ్రీరాంపూర్, నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుడు ఆదర్ష్‌కి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చిన భాసాని ఆదర్ష్ ని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ తరుపున ప్రశంసించారు. బాక్సింగ్ సీనియర్ కోచ్ చైర్మన్ మైసూర్ శిక్షణలో గతంలో పదుల సంఖ్యలో క్రీడాకారులు స్పోర్ట్స్ కోటాలో కేంద్ర, రాష్ట్ర పోలీస్ శాఖలలో ఉద్యోగాలను సాధించి సేవలందిస్తున్నారని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో గురువుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. జిల్లాలో బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పడిన అనతి కాలంలోనే ఎన్నో విజయాలను నమోదు చేసుకుందని, భవిష్యత్తులో కూడా జిల్లాలో బాక్సింగ్ ఫౌండర్ కెఇ దాస్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తూ బాక్సింగ్ క్రీడను మారుమూల గ్రామాల్లో ఉన్న క్రీడాకారులకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఇటీవల ఆల్ ఇండియా యూనివర్సిటీ స్థాయి పోటీలలో పాల్గొని వచ్చిన ఒల్లాల గణేష్ ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో అసోసియేషన్ ద్వారా నిర్వహించబడే వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవీందర్, చైర్మన్ మైసూర్ చిరంజీవి, కోచ్‌లు జగత్ సాయి, సందీప్, ఫెన్సింగ్ సీనియర్ క్రీడాకారుడు బోయిని అశోక్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయ ఫిట్ కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియుసి) జిఎం కార్యాలయం ఫిట్ కమిటీని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిట్ కార్యదర్శి బొద్దు సందీప్ కుమార్, సహాయ కార్యదర్శి మెరుగు సంధ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతకింది సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఆడే మధు, సంకోజి రామకృష్ణ, అమరగొండ మహేష్, గుత్తిన సాయి రాజేష్, అర్కు గోపాల్, పూజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిఎం చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రామచందర్, నాయకులు గండి సతీష్,శ్రీధర్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో సొమ్ము జమ

ప్రజాపక్షం/ నస్పూర్ :ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 131 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 93 వేల 852 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 37 వేల 614 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 9 వేల 789 మంది రైతుల ఖాతాలలో 131 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 26 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేశామన్నారు.

## ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత



ప్రజాపక్షం/ కెరిమేరి : శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత అనిత కెరిమేరి ఎస్ఐ గుంపుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఝరి, కొలంగూడ గ్రామాలకు చెందిన కొలాం, ఆదివాసీ వృద్ధులకు పోలీసుల ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉందని, అందులో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుతున్న నేపథ్యంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు పోలీసులు ఎల్లవేళల అందుబాటులో ఉంటు రక్షణ కల్పించడం జరుగుతుందని, యువత చదువుల్లో రాణించి మండలానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. గ్రామాల్లో ఏమైన సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని కోరారు. ఈ సందర్భంగా ఎనభై మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చొరవ చూపాలి

ప్రజాపక్షం/బెల్లంపల్లి : సింగరేణి కాలనీల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు బెల్లంపల్లి ఎంఎల్ఏ చొరవ చూపాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు సింగరేణి కాలనీలలో సింగరేణి అధికారులు సోమ, మంగళ వారాల్లో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి బస్తీలలోని ట్రాన్స్ ఫార్మర్లను తీసుకువెళ్లారు. కాలనీలలో సింగరేణి విద్యుత్తు సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఆయా బస్తీల వాసులు మంగళవారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 70సంవత్సరాలుగా బెల్లంపల్లి క్వార్టర్స్ లలో నివాసం ఉంటు సింగరేణి సంస్థకు సేవలు అందించామని, అలాంటి తమకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయకుండా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో క్వార్టర్స్ లలో నివాసం ఉండే వృద్ధులు చిన్నపిల్లలు దోమల బారిన పడి అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని తమకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్, స్థానిక ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్, నాయకులు పోట్ల సురేష్, ఆయా కాలనీల ప్రజలు, మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాంతకంగా మారుతున్న రోడ్ల నిర్వహణ

ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్ : దేశంలో 30శాతం ఘోర రోడ్డు ప్రమాదాలకు 18 నుండి 35 సంవత్సరాల యువ డ్రైవర్లే కారణమవుతున్నారని, రోడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం, గుంతల వల్ల వారి ప్రాణాలకు సైతం భద్రత లేకుండా పోతోందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. రాజలింగు మోతె అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జనవరి మాసమంతా జాతీయ రహదారి మాసోత్సవం పేరిట పలు కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ ఉపయోగించడం, హెల్మెట్ ధరించకపోవడం, కూడళ్లలో రెడ్ సిగ్నల్ పడినా దాన్ని పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోవడం వంటి నిర్లక్ష్యం వలన ప్రాణాంతకంగా మారుతున్నాయని, వీటితోపాటు ఇంజనీరింగ్ లోపాలు కూడా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. న్యాయవాదులు సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు ఆడెపు కుమారస్వామి, కాగితపు సునీల్, సభ్యులు ఆడెపు సురేందర్, రమేష్, సునీల్‌రావు పాల్గొన్నారు.

## బాలికకు ఆశ్రయం

ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి: జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది బృందం మంచిర్యాల రైల్వే స్టేషన్ సమీపంలో కాపాడిన 8 సంవత్సరాల బాలికకు ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం కల్పించడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం జనవరి 15వ తేదీన మంచిర్యాల రైల్వేస్టేషన్ సమీపంలో 8 సంవత్సరాల బాలిక కాజల్ ను రెస్క్యూ చేయడం జరిగిందని, బాలల పరిరక్షణ సమితి ముందు బాలికను హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం ప్రభుత్వ బాలికల గృహంలో ఆశ్రయం అందించి సంరక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి నుండి ఈ బాలికకు సంబంధించి ఎవరు రాలేదని, ఈ బాలికకు సంబంధించి ఎవరైనా ఉన్నట్లయితే తగిన ఆధారాలతో జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ లేదా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8886592786, 9441506519, 9908541697 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు

## ఉపకార వేతనాల కోసం దరఖాస్తు

ప్రజాపక్షం/ మంచిర్యాల : తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలవుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు, వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టులలో పని చేస్తున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు 202324 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారి నుండి ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్ కుమార్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 15లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రమాదాలు కుటుంబాలను రోడ్డుపాలు చేస్తాయి

ప్రజాపక్షం/ జైనూర్ : మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారినపడే అవకాశం ఉందని జైనూర్ సిఐ రమేష్, ఎస్ఐ సాగర్ అన్నారు. మంగళవారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జైనూర్ ఎస్ఐ తో కలిసి ఆటో చోదకులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన నిర్వహించారు. వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదంలో ప్రాణాలు కోల్పవడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. వాహనదారులు మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది సిద్ధార్థ్,గౌతమ్, వెంకటేష్, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## చిన్ననాటి స్నేహితుల ఔదార్యం

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : నిరుపేద కుటుంబానికి చెందిన ఒక స్నేహితుడు మృతి చెందితే అతని కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి కొందరు స్నేహితులు కలిసి ఆర్థిక సహాయం అందజేసిన సంఘటన ఆసిఫాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆసిఫాబాద్ పట్టణంలోని తారక రామనగర్ లో నివసిస్తున్న మల్లేష్ (48) అనారోగ్యంతో గతేడాది నవంబర్ లో మృతి చెందాడు. అతనికి తల్లి, భార్య, కుమార్తె ఉన్నారు. అతడు పట్టణంలో ఒక వ్యాపారి వద్ద పనులు నిర్వర్తించేవాడు. డొక్కాడితే గాని రెక్కాడని పరిస్థితుల్లో మల్లేష్ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అతని చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు అందరూ కలిసి జమ చేసిన రూ.15వేల తో పాటు కిరాణా సామాన్లు అందజేశారు. అదేవిధంగా అతని కుమార్తె చదువుల కోసం రూ. 44 వేల విలువగల బాండ్ ను తీశామని, దానిని త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. స్నేహితులతో పాటు స్థానికులు ప్రదీప్, రవీందర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

ప్రజాపక్షం/పాలకుర్తి : ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు ఎకరాకు రూ.12 వేలు, కౌలు రైతులకు ఏడాదికి రూ.12 వేలు అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించడం పట్ల రాష్ట్రంలోని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. మంగళవారం నూతనంగా నియామకమైన రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, వైస్ చైర్మన్ మద్దీ తిరుపతిగౌడ్‌లతోపాటు పది మంది డైరెక్టర్లను ఎమ్మెల్యే అభినందించారు. కమిటీ చైర్మన్ తిరుపతి ఆధ్వర్యంలో డైరెక్టర్లు ఎమ్మెల్యేను సత్కరించారు.డైరెక్టర్ పానగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార ముఠా గుట్టురట్టు...



**ప్రజాపక్షం/- కోరుట్ల:**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్‌లో గత కొంతకాలంగాసెక్స్ రాకెట్ నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టయింది. ఆదర్శనగర్‌లోని ఓ ఇంట్లో సోమవారం రాత్రి రెడ్ హ్యాండ్‌గా ఒక నిర్వాహకుడు రెండు జంటలనుఅదుపులోకితీసుకొనికేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనికోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## అధికారులకు పట్టింపు ఏదీ... ?

### రోడ్లను కాపాడేది ఎవరు..?

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో వరినాట్ల సీజన్ కావడంతో ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్ అమర్చుకొని వాటికి రబ్బర్ వేసుకొని రోడ్లపై వెళ్లాల్సిన ట్రాక్టర్‌ను ఇష్టానుసారంగా కేజీలు వేసుకుని లక్షల కోట్ల రోడ్ల నిర్మాణాన్ని ధ్వంసం చేస్తున్నారు. వీటిని పట్టించుకునే వారు లేరా అధికారులకు పట్టింపు లేదా ఇప్పటికైనా రోడ్లపై కేజీ వీల్స్ తో నడిచేట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గడువు ముగిసిన తినుబండారాలు విక్రయిస్తే చర్యలు తప్పవు...

**ప్రజాపక్షం/కోరుట్ల:**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి యొక్క ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బెంగుళూర్ అయ్యంగార్ బేకరీ, కోరుట్ల మిల్క్ హౌస్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరచుకొని గడువు ముగిసిన తినుబండారాలు నిలువ ఉంచి అమ్మిన వారికి సుమారుగా 6000 రూపాయలు జరిమానాలు విధించడం జరిగిందని సానిటరీ ఇన్స్‌ఫెక్టార్ బాలే అశోక్ తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్య దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలని ,అమ్మే తినుబండారాలను గడువు తేది లోపల విక్రయించాలని, దుకాణాదారులందరు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటినిసీజ్‌చేయడంజరుగుతుందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్, నర్వ గ్రామపంచాయతీల పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపిడిఓ గంగాధర్ మంగళవారం రోజున పరిశీలించారు. ఈ సందర్బంగా ఇరు గ్రామపంచాయతీల పరిధిలో 5 శాతం సూపర్ చెక్ ఇందిరమ్మ ఇండ్లను, అంగన్‌వాడీ కేంద్రం, నర్వ గ్రామాలలో పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికరమైన భోజనం అందించాలని, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు.

## ముక్కోటి ఏకాదశి వైభవంగా నిర్వహించాలి

### అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్

**ప్రజాపక్షం /ధర్మపురి:**జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో ఈ నెల 10న జరుగనున్న ముక్కోటి ఏకాదశి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసి వైభవంగా నిర్వహించాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహా స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పక్షాన చేయాల్సిన ఏర్పాట్లను చర్చించారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముక్కోటి రోజున అర్ధరాత్రి1.30గంటలకు ప్రారంభమయ్యే పూజాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించాలని వేద పండితులు, అర్చకులను కోరారు. స్వామివారి దర్శనానికి తరలివచ్చే భక్తులందరిని ఒకే రకంగా ట్రీట్ చేయాలని భగవంతుడి ముందు అందరూ సమానమేనని, విఐపీలు, వివిఐపిల పేరుతో సామాన్య భక్తులకు అసౌకర్యం కల్గించవద్దని పేర్కొన్నారు. అలాగే షెడ్యుల్‌ప్రకారం ఉదయం 5గంటలకు ఉత్తర ద్వార దర్శనం ప్రారంభించాలని చెప్పారు. అనంతరం ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదానం, పూజా కార్యక్రమాలకు సంబంధించిన టిక్కెట్ల కౌంటర్‌ను ప్రారంభించారు. ముక్కోటి పర్వదిన వేడుకలు జరిగే ప్రదేశాన్ని పరిశీలించిన విప్ అడ్లూరి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నేరేళ్ల శ్రీనివాస చార్యులు, ఉప ప్రధాన అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, సిఐ రాం నర్సింహరెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణ చైతన్య, నాయకులు జక్కు రవీందర్, బొంది లక్ష్మణ్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రతీఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని .ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో వాహనా దారులకు ప్రజలకు.రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఎస్ ఐ చిర్ర సతీష్ మాట్లాడుతూ...రోడ్డు పైవాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించాలని ఆయన తెలిపారు.ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు.నడిపే డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి ఎట్టిపరిస్థితుల్లో వాహనాలు నడుపకూడదని తెలిపారు.ఆటోలు ఇతర ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు .ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లకూడదని,మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని కోరా రు.ర హదారులలో విధించిన వేగ పరిమితిని మించి ప్రయాణించే వద్దన్నారు. ఎక్కువ శాతం అ ధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్ర మాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయా రు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాల ను నడపాలని ఎస్ ఐ తెలిపారు.రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ గమ్యస్థానాలకు చేరాలన్నారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనాదారులు. ప్రజలు పాల్గొన్నారు.


## మంత్రి హామీతో సమ్మె విరమణ

**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:**మంత్రి హామీతో సమ్మె విరమణ చేసినట్లు సివిల్ సప్లయి హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై.ఓమయ్య తెలిపారు. మంగళవారం సివిల్ సప్లయి కార్పోరేషన్ రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిసిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, సివిల్ సప్లయి హమాలీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమయ్యనాయకులు మంత్రిని కలిసారు. సివిల్ సప్లయి కార్పోరేషన్ హమాలీలు స్వీపర్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి కార్మికుల సంబంధించిన ఫైల్ సిఎం ఉందని రెండు రోజుల్లో సంతకం చేయించి జిఓ ఇస్తామని స్పష్టమైన హామీనివ్వటంతో పాటు సమ్మెను విరమించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రెండు రోజుల్లో జిఓ వస్తుందని స్పష్టమైన హామీతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించి కార్మికులందరిని ఈ రోజు నుండే విధులకు వెళ్లమని కోరుతున్నామని, ఏడు రోజులుగా యూనియన్ పిలుపునందుకుని సమ్మె చేసి ప్రభుత్వం దిగి వచ్చేటట్లు చేసిన కార్మికులకు ఎఐటియుసి జిల్లా సమితి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఇదే ఐక్యతతో ఉద్యమ స్ఫూర్తితో వ్యవహరించాలని కోరుతున్నామన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**ఒబిసి మండల శాఖ ఆధ్వర్యంలో మండల ఒబిసి మోర్చా అధ్యక్షుడు కైరి శ్రీకాంత్ గౌడ్ యొక్క ఆధ్వర్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మేణిఫెస్టోలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తూ అమలు చేయడం లేదని డిమాండ్ చేస్తూ వెంటనే డిక్లరేషన్ అమలు చేయాలని స్థానిక తహసిల్దార్ మోతీరామ్‌కు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.గత అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బిసి డిక్లరేషన్‌కు సంబంధించి రేవంత్‌రెడ్డి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తానని ప్రకటించి ఇప్పటికీ అమలు చేయడం లేదు.ప్రతీ సంవత్సరం బిసిలకు అభివృద్ధి కోసం 20000 కోట్లు కేటాయిస్తామని ప్రకటించారు.బిసిల ఉన్నత విద్య కోసము మహాత్మజ్యోతిరావుపూలేబిసిసబ్‌ప్లాన్‌ఏర్పాటుచేస్తానని బిసిల వ్యాపార అభివృద్ధి కోసము పూచి కత్తులేని ఒక్కొక్కరికి 10 లక్షల వరకు లోన్లు ఇస్తామని చెప్పి బిసి కార్పొరేషన్లు కులాల వారిగా ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరిస్తానని అలాగే విశ్వబ్రాహ్మణ రజకులు గౌడ్,శాలివాహన ప్రజాపతి గంగపుత్ర,మున్నూరు కాపు,పద్మశాలి వాళ్ల యొక్క అభివృద్ధి కొసం జిల్లాల వారీగా ప్రత్యేక నిధిని ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఒకటి కూడా నెరవేర్చక పోయి విఫలమైనందుకు నిరసనగా వినతి పత్రాన్ని ఈ రోజు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే బాజీరావు పటేల్ మండల కార్యదర్శి ఒడ్నాల మురళి,జిల్లా కార్యదర్శి నల్ల రమేష్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ మహిళా మోర్చా నాయకురాలు హీనా ఫిర్దోస్ ఎస్‌సిమోర్చా నాయకుడు సరిల్ నాయకులు దుషముడి సాయికిరణ్ పాల్గొన్నారు.

## స్మశానవాటిక కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా కేంద్రంలోని గొల్లపేట్ కాలనీలో బిసి స్మశాన వాటికను కబ్జా చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పికార్యాలయంలో అదనపు ఎస్‌పికి మంగళవారం రోజున వినతిపత్రం అందజేశారు.ఎన్నో ఏళ్లుగా కాలనీలో స్మశాన వాటిక ఉందని కానీ అన్య మతస్థుడు దొంగ పట్టాలు సృష్టించి స్మశాన వాటికను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే కబ్జాకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజాపక్షం/బోథ్:** బోథ్ మండలం నాగాపూర్ గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి, కమ్యూనిటిషెడ్డునిర్మాణానికిభూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్థులతో మాట్లాడుతూ సమస్యలు ఏవి ఉన్నధైర్యంతోముందుకువచ్చినమ్మకంతోఅడగాలనిఅన్నారు.గ్రామాభివృద్ధికితనవంతుగాసహాయసహకారాలుఅందిస్తానని అన్నారు.

## హమాలీ కార్మికుల అరెస్టు

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఎంఎల్‌ఎస్ పాయింట్ హమాలీ కార్మికులు గత ఏడు రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలనికోరుతూ నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు. మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. దీంతో ఎంఎల్ ఎస్ పాయింట్ వద్ద లారీలను అడ్డుకొని కార్మికులు ధర్నా నిర్వహించారు. బోధన్ పట్టణ పోలీసులు హమాలీ కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌ఖు తరలించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌లను ఇకనైనా పరిష్కరించాలని వారు కోరారు.

## బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలని వినతి

**ప్రజాపక్షం/కోటగిరి:**బిసి డిక్లరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోటగిరి మండల కేంద్రంలో ఒబిసి మోర్చా నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఒబిసి మోర్చా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి డిక్లరేషన్ హామీను అమలు చేయాలన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**ప్రజాపక్షం/మోర్తాడ్:**ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌కు చెందిన పాటిల్ దీపక్(30) కూలీ పనుల కోసం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎస్‌సి,బిసి కాలనీ యానం గల్లీలో నివాసం ఉంటున్నారు. గతేడాది నుంచి దీపక్ మద్యానికి బానిసై నిత్యం భార్యతోగొడవ పడేవాడన్నారు. సోమవారం రాత్రి సైతం తాగిన వచ్చిభార్యతో గొడవ పడ్డారన్నారు. మద్యంకు బానిసై, జీవితంపై విరక్తి చెందిన దీపక్ సోమవారం రాత్రి యానం గల్లీలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడన్నారు. మృతుడి భార్య పాటిల్ రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి..

**ప్రజాపక్షం/నేరడిగొండ :**ప్రభుత్వం ప్రవేశపెట్టిన గురుకుల విద్యను ప్రతి ఇంటిలోని విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ఎమ్మెల్యే స్వగృహంలో గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్నుఅనిల్ జాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకులాలు పేద విద్యార్థులకు ఒక వరం అని అన్నారు.గురుకులాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుగ్గారంగురుకులప్రిన్సిపాల్‌ఉపాధ్యాయబృందంపాల్గొన్నారు.

## బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/సోన్ :**మండలంలోని మాదాపూర్ గ్రామ శివారులోని గోదావరిలో చేపలు పట్టడానికి వచ్చినటువంటి గాంధీనగర్ గ్రామస్తుడు మోరే తిరుపతి(49) బైక్ పై నుండి అదుపుతప్పి పడి మరణించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.చేపలు పట్టి తిరిగి తన యొక్క మోటార్ సైకిల్ పైన ఇంటికి వెళ్లుచుండగా మార్గమధ్యలో మాదాపూర్ సబ్ స్టేషన్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు అదుపుతప్పి మోటర్ సైకిల్ మీద నుండి రోడ్డు పై పడిపోగా తలకు ఛాతి వద్ద బలమైన గాయాలైనవి.అతనిని అంబులెన్స్ నందు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి అతను చనిపోయినట్లు నిర్ధారించడం జరిగిందని తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోన్ ఎస్ఐ గోపి కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నారు.

# చైనా మాంజాతో తీవ్ర ప్రమాదం

## పట్టణ సిఐ గోపీనాథ్..



**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో చైనా మాంజా ఉపయోగంతో తీవ్ర ప్రమాదం చోటు చేసుకుం టు ంది.పతంగి ఎగరేసేందుకు వాడే నిషేధిత చైనా మా ంజా ద్విచక్ర వాహనదారుల మెడకు చుట్టుకోవడంతో వారి మెడకు తీవ్రంగా గాయాలవులుతున్నాయి.ఈ ఘ టనల్లో రక్తస్రావం అధికంగా అయి గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా మారుతుంది.నిర్వహణ,నిషేధ ఆదేశాలున్నప్పటికీ,చైనా మాంజా ఇప్పటికీ మార్కెట్‌లో వి రి విగా లభిస్తోంది.ఈ దారాలు అత్యంత ధృఢంగా ఉం డటం వల్ల ప్రయాణికులు,పక్షులు గాయపడి ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతోంది.పతంగుల మాంజా వల్ల ఎక్కువగా పక్షులకు గాయాలు,మరణాలు జరుగుతున్నాయి.ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లు,మార్కెట్‌లో ఈ నిషేధిత మా ంజా విక్రయాన్ని నియంత్రించేందుకు పోలీసు వారు తగిన చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జిల్లాలో చైనా మంజా నిషేదం..**

**నిర్మల్ టౌన్:**జిల్లాఎస్‌పి పత్రిక ప్రకటనలో ఈ విధంగా తెలియజేసారు.రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజావల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,చైనా మాంజా విక్రయాలు,వినియోగంపై ప్ర త్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు.విక్రయించిన మాంజాతో ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా అట్టి కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.ఎవ్వరయిన ఈ సూచనలకు విరుద్ధంగా చైనా మాంజా నిలువచేసిన,అమ్మిన వారిపైచట్ట ప్రకారంచర్యలుతీసుకోబడును.అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్‌పి ప్రజలకు సూ చించారు.

**చైనా మాంజా అమ్మితే ఉపేక్షించేది లేదు ...**

**సోన్:**మండలంలోని వివిధ కిరాణా షాపులనుఎస్‌పి అదేశాల మేరకు సోన్ సిఐ నవీన్ కుమార్,ఎస్ఐ గోపి మంగళవారం తనిఖీ చేశారు.గాలిపటాలను ఎగురవేయటకు చైనా మాంజా దారం వాడకూడదని,వాటి వలన ప్రమాదలు జరిగే అవకాశం ఉందని ఒకవేళ అలాంటివి వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపడం జరిగింది.

**చైనా మాంజా విక్రయస్తే కఠిన చర్యలు...**

**మామడ:**ప్రమాదకరమైన చైనామాంజ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ అన్నారు.మంగళవారం మామడ మండల కేంద్రంలోని కిరాణ,పతంగుల దుకాణంలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చైనామాంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం ఉందన్నారు.నిషేధిత చైనా మాంజను విక్రయించవద్దని సూచించారు.ఇందులో పోలీస్ సిబ్బంది,దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలి..

**ప్రజాపక్షం/నేరడిగొండ:**గత సంవత్సరం చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు నిధులు విడుదల కాక నానా అవస్థలు పడుతున్న మాజీ సర్పంచులు,సన్నకారు కాంట్రాక్టర్లు అప్పులకు వడ్డీలు చెల్లించలేక అగమ్య గోచారమైన పరిస్థితులలో జీవనాన్ని నెట్టుకోస్తున్నారని లంబాడి హక్కుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మంగళవారం విలేకరుల సమావేశంలో అన్నారు.గత నెలలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన హామీని త్వరలో నెరవేర్చాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.చేసిన అప్పులకు నిధులు విడుదలయితే వారి జీవన పరిస్థితులు మెరుగువుతాయని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఇచ్చిన హామీని నెరవేర్చాలని గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మంజూరు చేయని యెడల చావే శరణ్యమని సర్పంచులు కాంట్రాక్టర్లు ఆవేదన వెలుబుచ్చుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైవ్ మండల బాధ్యులు రాథోడ్ పాండు,భీమ్రావు,దేవీలాల్,పవన్,శ్రీనివాస్‌రెడ్డిపాల్గొన్నారు.

# విద్యార్థులకు 'ఆహార పోషణ' అంశంపై అవగాహన..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :**దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వృక్ష శాస్త్రం అధ్యాపకురాలు అనసూయ ఆహార పోషణ పై అవగాహనలో భాగంగా సంతులిత ఆహారాన్ని ప్రతి విద్యార్థి తీసుకోవాలి.ప్రొటీన్స్,కార్బోహైడ్రేట్,విటమిన్స్,ఐరన్ అన్నింటిని సమపాళ్లలో శరీరానికి అందించినప్పుడు శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదల జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి గటాన్ పడి కూలీ మృతి

**ప్రజాపక్షం/బోథ్:**బోథ్ మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగ్‌లో ఓ కూలీ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయన పై గటాన్ పడటంతో మృతి చెందాడు. బోథ్ ఎస్ఐ ఎల్. ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షీద్‌నగర్ కాలనీకి చెందిన గాయక్వాడ్ సంతరామ్(54) అనే వ్యక్తి గత రెండు నెలలుగా స్థానిక స్వప్న జిన్నింగ్‌లోకూలీగా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిన్నింగ్ ఆవరణలో దీపక్ అనే మరో కూలీ తో కలిసి పత్తి గటాన్‌లు ఒక క్రమంలో పెడుతుండగా ప్రమాదవశాత్తు 1.7 క్వింటాళ్ల బరువు ఉన్న గటాన్ సంతరామ్ పై పడింది. దీంతో ఆయన ముఖం పై చాతి పై గటాన్ బలంగా పడటంతో ఆయనకు తీవ్ర రక్తస్రావం అయి స్పృహ కోల్పో యి పడిపోయాడు. వెంటనే ఆయనను స్థాని క ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించి చికి త్స చేయించారు. చికిత్స పొందుతూ ఆయ న మృతి చెందాడు.మృతుడిభార్యగాయక్వాడ్‌నీలాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కే సు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# రైతన్నను రాజుగా చేయాలన్నదే లక్ష్యం



**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:**జగిత్యాల రూరల్ మండ లం మోరపల్లి గ్రామంలో రైతు భరోస కింద 15000 ఇస్తా అని 12000 ఇవ్వడం పై నిరసనగా మంగళవారం రోజున రైతులతో కలిసి పోలంలో దిగి మరీ నిరసన తెలియజేసిన జగిత్యాల జిల్లా మాజీజెడ్‌పిచైర్ పర్సన్ దావవసంతసురే ష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......తెలంగాణ రైతన్నను రాజుగా చేయాలన్న ఏకైక లక్ష్యంతో ఎన్నికల్లో చెప్పకుండా ప్రజలకు హామీ ఇవ్వకున్నా రైతుబంధు కార్యక్రమాన్ని నాడు కెసిఆర్ ప్రారంభించి అమలు చేసారని, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా ఎలాంటి దరఖాస్తులు చేయకుండా 11 సీజన్లలో రూ.73 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేసామని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి 15000 ఇవ్వాలని మరియు 2 లక్షల రుణమాఫీ ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి ఒక్కరికిని రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి నిజానిజాలు తెలుసుకోవాలని అన్నారు. రుణమాఫీ కాని వాళ్లు ఊర్లో ఇంకా చాలామంది ఉన్నారని, ప్రత్యక్షంగా ఈ రోజు రుణమాఫీ కానీ రైతులతో స్వయంగా మాట్లాడడం జరిగిందన్నారు. దేశానికి అన్నం పెట్ట రైతన్నకు సున్నం పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు ఆనంద రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అసిఫ్, నాయకులు కమలాకర్ రావు, గంగరావు, పడగల గంగా రెడ్డి, బాలె చందు, శరత్ రెడ్డి, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిటియు ఉపాధ్యక్షుడిగా లకావత్ రవి

**ప్రజాపక్షం/ చందుర్తి:** తెలంగాణ టీచర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని గుడిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాలు లకావత్ రవి నియమితులయ్యారు.ఇట్టి నియామక ఉత్తర్వులు జారీ చేసిన టిటియు జిల్లా అధ్యక్షులు కొండికొప్పుల రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సంఘ బలోపేతానికి,విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# సంబురాలు చేసుకున్న రెవెన్యూ ఉద్యోగులు

**ప్రజాపక్షం/బాన్సువాడ :**తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో విఆర్‌ఏ నుండి పదోన్నతులు పొందిన జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్ స్థాయి అధికారుల వరకు ఉద్యోగ సంఘాల జేఏసి ఛైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సర్క్యులర్ సాధించిన సందర్భంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిఠాయిలు పంచిసంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఇదే సంతోషంతో ఉద్యోగ బాధ్యతలు చాలా బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగులు సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కామారెడ్డి జిల్లా టిజిఆర్‌ఎస్‌ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉద్యోగ సంఘాల జెఎసి ఛైర్మన్ లచ్చిరెడ్డి సారథ్యంలో ఉద్యోగుల సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం అవుతున్నాయని అందులో భాగంగానే విఆర్‌ఏ నుండి పదోన్నతులు పొందిన రెవెన్యూ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ సర్క్యులర్ ఇప్పించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వారికికృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిజిఆర్‌ఎస్‌ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అశోక్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఉప తహసీల్దార్ గంగా ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, పదోన్నతి పొందిన జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, అటెండర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభ..

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని బీర్‌పూర్ మాదిగ మండల శాఖ అధ్యక్షుడు సుద్దాల తిరుపతి తెలిపారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి ఒక్క కుల బంధువులు ఇంటికి ఒక డప్పు తీసుకుని మన హక్కులు మనం సాధించుటకు వర్గీకరణకు అందరు కదలి రావలసిన స మయం ఆసన్నమవడంతో ప్రతీఒక్క కుల బాంధవుడు రావాలని మన పిల్లల భవిష్యత్ కోసం ఉద్యమానికి ఊపిరి పోయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షులు , కుల బాంధవులు పాల్గొన్నారు

# శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు..

**ప్రజాపక్షం/కుంటాల:**నిర్మల్ జిల్లా కుంటాల మండలకేంద్రంలో 41 రోజులుగా నియమ నియమ నిష్టలతో ఏక భూక్తం చేస్తూ స్వామివారిని నిరంతరం స్మరిస్తూ మండల కల దీక్ష పూర్తిచేసుకుని తలపై ఇరుముడితో శబరిమలై ప్రయాణానికి సిద్ధమైన కుంటాల సన్నిధానం అయ్యప్ప స్వాములు మంగళవారం స్థానిక శివాలయంలో భక్తిశ్రద్ధలతో గురు స్వామి కట్ట ఉదయ్,జక్కని గజేంధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుటుంబ సభ్యులతో కలిసి ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు.అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు కాడార్ల హరి ప్రసాద్,ఆకాష్,శేర్ల రాజేశ్వర్,గుద్దేటి గంగా భూషణ్,బోనగిరి రవి కుమార్,ఉదయ్,రవి తేజ,భక్తులు తదితరులు ఉన్నారు.

# సమ్మెతో నిలిచిన రేషన్ బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ఎడపల్లి :**జిల్లాలోని హమాలీ కార్మికులు గత వారం రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే ఒప్పందం మేరకు కూలీ రేట్లకు సంబంధించి జీవో విడుదల చేయకపోవడంతో పాటు బడ్జెట్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సమ్మెలోకి దిగారు. ప్రస్తుతం ప్రతి బస్తా దిగుమతి చేసేందుకు బస్తాకు రూ.26చెల్లిస్తున్నారు. కొన్ని నెలల క్రితం జరిగిన ఒప్పందం మేరకు రూ. 29 చెల్లిస్తామని ఒప్పందం జరిగింది. ప్రభుత్వం నుంచి అధికారుల నుంచి గతంలో నిర్ణయించిన రేట్లు అమలు చేయకపోవడంతో సమ్మె చేయాలని హమాలీ కార్మికులు నిర్ణయించి సమ్మె బాట పట్టారు. దీంతో ఎడపల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ చౌక ధరల దుకాణాలకు సరఫరా అయ్యే రేషన్ సరుకులు, రేషన్ బియ్యం గోదాముల్లోనే ఉండిపోయాయి. మరికొన్ని గ్రామాల్లో రేషన్ షాపులకు పాక్షికంగా సరఫరా అయినా చుట్టు పక్కల గ్రామాల నుంచి లబ్ధిదారులు వచ్చి తీసుకెళ్లడంతో అక్కడ సైతం సరిపడా పంపిణీకి బియ్యం లేకుండా పోయాయి. సంక్రాంతి పండగకు ముందు హమాలీ కార్మికులు సమ్మెలోకి దిగడంతో కొన్ని గ్రామాల్లో రేషన్ బియ్యం సరఫరా ఆగిపోయింది. దీంతో పండగ ముందు పేదలకు అందాల్సిన బియ్యం అందకుండా పోవడంతో పేద ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అందుబాటులో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు మందులు



**ప్రజాపక్షం/మల్లాపూర్:** ఆసుపత్రిలో బిపి, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇబ్బందులు లేకుండా మందులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను రక్తపరీక్షలు ల్యాబ్ మందుల పంపిణీ ఇన్ పేషంట్ సేవలను సందర్శించారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా చూడాలని, చిన్న పిల్లలకు టీకాలు, గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు రోజువారి కార్యక్రమాలను పరిశీలించారు. మొదటిసారిగా ఆసుపత్రిని సందర్శించినందుకు డాక్టర్ వాహిని సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, సిహెచ్‌వో రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు భద్రతపై ఆటోడ్రైవర్లకు అవగాహన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :**రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల అందరికీ రోడ్డు భద్రతపై ఎస్ఐ శ్రీకాంత్ అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లు మద్యం తాగి ఆటో డ్రైవింగ్ చేయకూడదని,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు.నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ నవనీత్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,సిబ్బంది ఆకాష్,రమణ పాల్గొన్నారు.